## సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలి

మహబూబ్‌నగర్, నవంబర్ 20 : శాసన సభ ఎన్నికల్లో భాగంగా పంపిణీ చేసే ఓటర్లు స్లిప్పులను జాగ్రత్తగా పంపిణీ చేయాలని ఎన్నికల జిల్లా ప్రత్యేక సాధారణ పరిశీలకుడు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వి. నాయక్ అన్నారు. సోమవారం జిల్లా అధికారుల సమీకృత కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంబంధిత ఎన్నికల అధికారులతో ఆయన మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం మొదటిసారి ప్రత్యేక అవసరాలు గల వారికి, 80 సంవత్సరాలు పైబడిన వారికి పూర్తిస్థాయిలో ఇంటి నుంచే ఫామ్-12డీ ద్వారా అవకాశం కల్పించిందన్నారు. ఎన్నికల సందర్భంగా 1950 నెంబర్‌కు కాల్ చేసి మరింత సమాచారంతోపాటు ఫిర్యాదులు కూడా చేసే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు కంట్రోల్ రూంను పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. అనంతరం రాష్ట్ర స్థాయి ప్రత్యేక పోలీస్ పరిశీలకులు ఐపీఎస్ అధికారి దీపక్ మిశ్రా మాట్లాడుతూ అదనపు బలగాలను రిజర్వులో ఉంచుకోవాలని, ఎక్కడైన సమస్య అయితే అత్యవసరంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. 44 సెక్షన్‌ను పకడ్బందీగా అమలు చేయాలని, పోలింగ్ కేంద్రంలోకి వచ్చే ప్రతిఒక్కరిని తనిఖీ చేయాలన్నారు.

### 42 మంది బరిలో

జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు సంబంధించి బరిలో 42 మంది ఉన్నారని కలెక్టర్ రవినాయక్ అన్నారు. ఎన్నికలల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకుగానూ 838 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, 7లక్షల 698 మంది ఓటర్లు నవంబర్ 30వ తేదీన నిర్వహించే పోలింగ్‌లో వారి ఓటు హక్కును వినియోగించుకుంటారని తెలిపారు. అనంతరం ఎస్పీ శ్రీహర్షవర్ధన్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని వివరించారు. కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకుడు సంజయ్‌కుమార్‌మిశ్రా, పోలీస్ పరిశీలకురాలు ఇళక్కియా కరునాగరన్, రిటర్నింగ్‌అధికారులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవాలి

పాలమూరు, నవంబర్ 20 : రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ఈనెల 30న నిర్వహిస్తున్న పోలింగ్‌లో ప్రతి విద్యార్థి పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక పాలమూరు విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఓటు ప్రాధాన్యతపై విద్యార్థులకు తెలియజేశారు. 30వ తేదీన నిర్వహించే ఎన్నికల పోలింగ్ స్వేచ్ఛగా ప్రశాంతంగా ఓటు వేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాటు చేశామని 18 సంవత్సరాల పైబడిన, కొత్తగా ఓటు హక్కు పొందినందున వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నవంబర్ 30వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం సెలవు దినంగా ప్రకటించినందున ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకుడు డాక్టర్ కుందన్‌యాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. తన భవిష్యత్తుతోపాటు రాష్ట్ర, దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఓటు మాత్రమేనని తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఆలోచించుకోవాలి

- మంత్రి డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 20 : మహబూబ్‌నగర్‌లో జరిగిన అభివృద్ధి చూసి ఆలోచించుకోవాలని మంత్రి డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం 39వ వార్డులో ఉన్న రత్నం అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను అపార్ట్‌మెంట్ వాసులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో మహబూబ్‌నగర్ ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉందో కళ్ల ముందు కనిపిస్తుందని తెలిపారు. మహిళలు, మేధావులు, చదువుకున్న యువత చూస్తున్నారని తెలిపారు. మరోసారి అవకాశం కల్పిస్తే మహబూబ్‌నగర్‌ను హైదరాబాద్ సరసన చేరుస్తామన్నారు. ఐటీ పార్కుతో పట్టణ యువత ఉద్యోగ అవకాశలు కల్పిస్తున్నామని, మరి కంపెనీలు తేస్తామని మంత్రి తెలిపారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ మాట్లాడుతూ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కృషితో మహబూబ్‌నగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. పని చేసే నాయకుడిగా అండగా ఉందామని, భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, డీసీసీబీ ఇన్‌చార్జి చైర్మన్ వెంకటయ్య, బీఆర్ఎస్-కేవీ జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, నాయకులు జూపల్లిభాస్కర్‌రావు, వెంకట్రాములు, రమణ, రత్నం, నటరాజ్, తిరుపతిరెడ్డి, జావేద్, సతీశ్, జున్ను, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## 'మరోసారి విజయం సాధిస్తాం..'

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 20 : ప్రజలు, నాయకులు, కార్యకర్తల సహకారంతో మరోసారి ఘనవిజయం సాధించే దిశగా పయణిస్తున్నామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. పార్టీ చేరికల సందర్భాంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు డిపాజిట్లు కూడ దక్కవని విమర్శించారు. జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్‌నగర్ టౌన్ ఫంక్చర్ షాప్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ కరీముద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి హమీద్‌షరీఫ్, ఎండీ సలాం, ఫోజాని, ఎండీ జాంగీర్, కృష్ణయ్య, యూసుఫ్‌ఖాన్, ఇర్ఫాన్, విక్రమ్ సహా 50 మంది, మహబూబ్‌నగర్ ఎనుగొండకు చెందిన బీజేపీ ఎస్టీ మోర్చా కోఆర్డినేటర్ ప్రశాంత్‌నాయక్, శివ, శేఖర్, సాయి, శ్యామ్, సహా వంద మంది, మహబూబ్‌నగర్ రూరల్ మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పంతులు భీమ్రాజ్, మధుగౌడ్, చాకలి నరేశ్, రాజ్‌కుమార్, శాంతయ్య, రాజు సహా 50మంది హన్వాడ మండలం టంకర గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు అనంతరాములు, శివకుమార్, రామకృష్ణ, శ్రీశైలం, బాలారాజు తదితరులు మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ సమక్షంలో అధికార బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ వెంకన్న, భాగన్నగౌడ్, రమేశ్‌నాయక్, సర్పంచ్ కృష్ణయ్యగౌడ్, ఎంపీటీసీ కృష్ణ, బాలుముదిరాజ్ ఉన్నారు.

## మంత్రికి సంపూర్ణ మద్దతుగా నిలుస్తాం..

మహబూబ్‌నగర్‌అర్బన్, నవంబర్ 20 : గౌడ సంఘం, కుర్వ సంఘం, మోచ్చ సంఘం, తెలంగాణ మట్టి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ న్యూటౌన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కుల సంఘాలు అభివృద్ధి చెందాయని, అన్ని కుల సంఘాలగానే హైదరాబాద్‌లో ఎంతో విలువైన భూములను కేటయించి ఆత్మగౌరవ భవనాలు నిర్మించారని తెలిపారు. గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గీతా కార్మికులకు జీవనోపాధి కోసం నిరా పాలసీని రూపొందించి నిరా కేఫ్ స్టాల్‌ను ప్రారంభించారని తెలిపారు. అలాగే పెన్షన్‌తోపాటు చెట్టుపై నుంచి పడి మరణిస్తే కుటుంబానికి రూ.5లక్షల బీమా సౌకర్యం అధిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చ కా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చొరవతో ముం దుగా రెంటల్ విధానాన్ని రద్దు చేసి లైస్సెన్స్ విధానాన్ని ఐదు ఏండ్ల నుంచి పది ఏండ్లకు మార్పు చేశారని తెలిపారు. గౌడ కులస్తులకు వెన్నుదున్నుగా నిలిచిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కుర్వ సామాజిక వర్గం నాయకులు మాట్లాడుతూ కుర్వ సంఘం ఆత్మగౌరవ భవనం నిర్మించుకునేందుకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎదిర శివారులో ఎకరా స్థలాన్ని కేటాయించి నిధులు మంజూరు చేశారని తెలిపారు. జిల్లా కేంద్రంలో మోచ్చ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.25లక్షల నిధులు, డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించారని హార్షం వ్యక్తం చేస్తూ మా సంఘం తరపున మంత్రిని లక్ష మెజార్టీతో గెలిపిస్తామన్నారు. తెలంగాణ మట్టి కార్మిక సంఘం తరపున మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. మహబూబ్‌నగర్‌ను ఇంతగా అభివృద్ధి చేసి కార్మికులకు అండగా నిలిచిన మంత్రి శ్రీనివాస్ గౌడ్ విజయానికి కలిసి కట్టుగా పనిచేసి గెలుపించుకుంటామన్నారు. కార్యక్రమంలో బాగన్నగౌడ్, వెంకటయ్యగౌడ్, రాములుగౌడ్, ఎర్రవెంకటయ్య, కృష్ణ, నర్సింహులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కవులకు జాతీయ పురస్కారాలు

పాలమూరు, నవంబర్ 20 : పాలమూరు జిల్లాకు చెందిన కవులు కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో విమల సాహితి సమితి జాతీయ పురస్కారాలను అందుకున్నారు. డాక్టర్ జెల్ది విద్యాధర్‌రావు రచించిన తోటమాలి మాలిమి పుస్తకావిష్కరణ సందర్భంగా నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో సాహిత్య రంగంలో విశిష్ట సేవలను గుర్తించి విమల సాహితి సమితి జాతీయ పురస్కారాలను జిల్లా కవులకు పద్మశ్రీ, సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్, ప్రజా వాగ్గేయకుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరటి వెంకన్నచే ఈ పురస్కారాలను అందుకున్నారు. కార్యక్రమంలో కళారత్నా బిక్కి కృష్ణ, డాక్టర్ కోయి కోటేశ్వరరావు, ప్రొఫెసర్ రత్నాకర్, ప్రముఖ కవి పెద్దూరి వెంకటదాసు, కవయిత్రులు రోహిణి, మంజుల సూర్య ఉన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Mandipally గ్రామానికి చెందిన K. Venkatramulu S/o Papanna, aged 50 years, Occ: agriculture, R/o H.No.1-3/1, Mandipally Village, Dhanwada Mandal, Narayanpet Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం సిటి యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం సిటి యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
Residential house No.10-59 an extent of 204.10 Sq.yards, RCC roof plinth area ground floor 968.37 Sq.fts, Tin shed 27.74 Sq.fts., Balcony 88 Sq.fts., 1st floor RCC 967.37 Sq.fts., Balcony 88 Sq.fts., 2nd floor Tin roof 200 Sq.fts., total plinth area 2340.48 Sq.fts., situated within the limits of Marikal Village & Mandal, Narayanpet Dist. **Bounded by: East:** Way, house of Sale Srinivasulu & Sale Raju, **West:** GP Road, **North:** House of Jangidi Krishnaiah, **South:** GP Road.

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Sabavath Sanju Nayak S/o Ramulu Nayak, age 24 years, Occ: Agri., R/o H.No. 3-66, PC Thanda, Kosgi Mandal, Narayanpet Dist., **Applicant / Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***
Residential open plot No.16 (part) admeasuring 137.00 Sq.Yrds., out of Sy.No.1740/4, situated at Ward No.6 Kosgi Village, Kosgi Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** 25 Ft. Road, **West:** Open Place, **North:** Plot No.17, **South:** Part of plot No.16

**MALLIKARJUN** B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Abdul Azeez S/o Mohamood, age 20 years, Occ: Business, R/o H.No.1-19, Jadavaraopalli Village, Maddur Mandal, Narayanpet Dist. **Applicant / Borrower** Smt. Gousiya Begum W/o Moha mood, age 48 years, Occ: Housewife, R/o H.No. 1-19, Jadavaraopalli Village, Maddur Mandal, Narayanpet Dist., **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***
Residential House bearing H.No. 2-99, Assessment No.273, Plinth area 810 Sft., constructed in plot admeasuring 150 Sq.Yrds., situated at Jadavaraopalli Village Shivara of Maddur Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** Road, **West:** Seri & house of Venkatappa, **North:** Seri & house of Dasthappa, **South:** Road

**MALLIKARJUN** B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Yousuf Ali S/o Md. Yakub Ali, age 32 years, Occ: Housewife, R/o H.No.14/134, BC Colony, Dhanwada Vil, Dhanwada Mandal, Narayanpet Dist., **Applicant / Borrower** Smt. Abida Begum W/o MD Yakub Ali, age 50 years, Occ: Housewife, R/o H.No.14-134, BC Colony, Dhanwada Vil., Dhanwada Mandal, Narayanpet Dist., **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***
Old Dilapidated house converted into residential open plot having H.No.5-58/1, admeasuring 300 Sq.yrds., assessment No.552, situated at Dhanwada Village, Dhanwada Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** Others Open place, **West:** Others Open place, **North:** Others land, **South:** 6 ft Seri & house of K. Susheela.

**MALLIKARJUN** B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Anand S/o Rangali Ashappa, age 34 years, Occ: Business, R/o H.No.1-180, Madavaram Road, Marikal Village, Marikal Mandal, Narayanpet Dist. **Applicant / Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***
House bearing H.No.2-21/1, Assessment No.2787, Plinth area 702 SFt., constructed in plot admeasuring 141.32 Sq.Yrds., situated at Marikal Village Shivara of Marikal Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** Marikal to Madhwar Road & Open place of L.Ramulu, **West:** House of Rangali Ashappa, **North:** 10 Ft Road & house of L.Tirupathaiah, **South:** Open place of G. Raghavender.

**MALLIKARJUN** B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Rangali Ashok S/o Rangali Ashappa, age 34 years, Occ: Business, R/o H.No.1-180, Madavaram Road, Marikal Village, Marikal Mandal, Narayanpet Dist. **Applicant / Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***
House bearing H.No.2-21, Assessment No.198, Plinth area 702 SFt., constructed in plot admeasuring 104.66 Sq.Yrds., situated at Marikal Village Shivara of Marikal Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** House of Rangali Ashappa, **West:** 13 Ft. road & House of Jangidi Anuradha, **North:** 10Ft Road & house of L. Tirupathaiah, **South:** Open place of G. Raghavender.

**MALLIKARJUN** B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Pindi Venkatesh S/o Pindi Ramulu, age 29 years, Occ: Business, R/o H.No.2-70, Kollampalli Village, Narayanpet Mandal, Narayanpet Dist., **Applicant / Borrower** (1) Narsimulu S/o Ramulu, age 23 years, Occ: Student, R/o H.No.2-70, Kollampalli Village, Narayanpet Mandal, Narayanpet Dist. (2) Pindi Narsimulu S/o Ramulu, age 20 years, Occ: Student, R/o H.No.2-70, Kollampalli Village, Narayanpet Mandal, Narayanpet Dist., **Co-Borrowers/Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***
Residential open plot No.44 admeasuring 133.33 Sq.Yrds., out of Sy.No.66/a1, 66/^/a, situated at Vallmapalli Village Shivara of Utkoor Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** Plot No.43 **West:** 20 Ft. Road, **North:** Plot No.41, **South:** 20Ft. Road

**MALLIKARJUN** B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794